WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

2-1-2025





02

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు వెల్లువ

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర నలుమూలలకు చెందిన రాజకీయ ప్రముఖులు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో, క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు.




## జమిలి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం

- ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

జమిలి ఎన్నికలు ఎప్పుడు వస్తాయో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు బుద్ధి చెప్తామో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు," అని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. నూతన సంవత్సరం సందర్భంగా, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మంలో తమ నివాసం నందు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

05




03

# అంబరానంటిన సంబరాలు

## గ్రాండ్ వెల్కమ్ చెప్పిన ప్రజలు... ఫుల్ జోష్‌లో మద్యం ప్రియులు

నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికిన జిల్లా ప్రజలు 2025 సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్. ప్రతి ఇంటి ముందు రంగవల్లులతో ముగ్గులు వేసి మహిళలు అలంకరించగా, ప్రజలు అర్ధరాత్రి వేళ బాణ సంచ పేల్చి కేరింతల మధ్య వేడుకలను జరుపుకున్నారు. సోషల్ మీడియా ద్వారా స్నేహితులకు , బంధువులకు, ఆత్మీయులకు విషెస్ చెబుతూ ఆనందం పొందారు. గత ఏడాది మిగిల్చిన చేదు జ్ఞాపకాలను మరిచిపోయి అనుభవాలతో 2025 నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించు కుని ప్రజల జీవితాలను ఆనందమ యం చేసుకునే విధంగా ఆకాంక్షిస్తూ స్వాగతం పలికారు.

ఖమ్మం, మహా



- రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు
- వారం రోజుల్లో 100 కోట్ల మద్యం విక్రయం
- జిల్లాలో పోలీసుల ఆంక్షలు కఠిన



## నూతన సంవత్సరంలో ప్రజలు ఆనందంగా జీవించాలి: ఎమ్మెల్యే రాగమయి

నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ బుధవారం తమ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ నియోజకవర్గంలోని ప్రజలు గత సంవత్సరంలో లోటుపాట్లను సవరిస్తూ ఆనందోత్సహాలతో తులతూగాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

06

FOLLOW: @ANNTELUGU
1-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు



**బోనకల్, జనవరి 1, మహా:** మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్-1 కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండల ప్రజలకు, అధికారులకు, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘాల నాయకులకు ప్రెస్ క్లబ్ తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో కడపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, ఉపాధ్యక్షులు మందా సత్యానందం, సహాయ కార్యదర్శి యంగల గౌతం, ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, అధికార ప్రతినిధి మరసకట్ల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో భీమా కోరేగావ్ 206వ విజయవత్సవం



**ఖమ్మం సిటి, జనవరి 01, మహా:** ఖమ్మం అంబేద్కర్ జడ్పీ సెంటర్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ 206వ విజయవత్సవం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం, సలహాదారులు లింగాల రవికుమార్, స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్, దామల్ల సత్యనారాయణ పాల్గొన్నారు. వీరభద్రం మాట్లాడుతూ 1818లో మహార్ సైన్యం పీశ్వా సైన్యాన్ని ఓడించి చరిత్ర సృష్టించిందని అన్నారు. లింగాల రవికుమార్ మహార్ల యోధత్వాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో గుమ్మడి కనకరాజు, దాసరి శ్రీనివాస్, పాగి వెంకన్న, పేరం మల్లయ్య తదితరులు పాల్గొని మహార్ సైన్యానికి నివాళులర్పించారు.

## ఖమ్మం: ఐఎఫ్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం సిటి, జనవరి 01, మహా:** తెలంగాణ ప్రగతిశీ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ లేబర్ కమిషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల నామంలో బ్రోకర్లు దుర్వినియోగం చేస్తుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీతో పనిచేసే సంఘాలు ఈ దుర్నీతి అడ్డుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ బోడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు గుగులుతు పటేల్, ఎల్. సైదులు, కుంట్ల సతీష్, సిహెచ్. దేవదాస్, బి. రమేష్, కే. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడాలని హితబోధ చేశారు.

## రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణం



**వైరా జనవరి 1, మహా:** ప్రపంచంలో ఎక్కడైనా ప్రమాదం జరిగిన 90 % మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా వైరా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మహోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాల పై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీట్ బెల్టు ను వాడాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏ మాత్రం కూడా వాహనాల జోలికి వెళ్లకూడదన్నారు.



# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు వెల్లువ

**ఖమ్మం, జనవరి 01, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర నలుమూలలకు చెందిన రాజకీయ ప్రముఖులు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో, క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, జనవరి 01, మహా:** భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కలసిన పోలీసు, ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ... మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేటి సంతోషకరమైన వాతావరణం అని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ , అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, అడిషనల్ డీసీపీ విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్వక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, శ్రీనివాసులు, రవి, సాంబరాజు, రవీందర్ రెడ్డి , నర్సయ్య, సుశీల్ సింగ్, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కోసం వెళ్ళి.. తిరిగి రాని లోకాలకు

### పెరికసింగారంలో కొత్త సంవత్సరం రోజు విషాదం.. అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

**పాలేరు, జనవరి 1, మహా:** స్నేహితుడి కోసం ఓ ఊరు వెళ్ళిన ఓ యువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్ళాడు. మోటార్ సైకిల్ పై తన స్నేహితుడ్ని తన ఊరిలో దింపి, తిరిగి వస్తుండగా ప్రమాదానికి గురై చనిపోయారు. దీంతో కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామంలో నూతన సంవత్సరం రోజున విషాదం నెలకొంది.. భార్య షేక్ ఫరీదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామానికి చెందిన షేక్ జానీపాషా(30) బైక్ మెకానిక్ గా పని చేస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి చేగొమ్మ గ్రామానికి చెందిన రాము అనే స్నేహితుడితో కలిసి పార్టీ చేసిన అతను అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో తన స్నేహితుడు రామును చేగొమ్మలో దించి వచ్చేందుకు తన మోటార్ సైకిల్ పై తీసుకెళ్ళాడు. అక్కడ డ్రాప్ చేసిన జానీపాషా తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో చేగొమ్మ దాటిన తర్వాత అతివేగంగా వస్తున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో జానీపాషా అక్కడిక్కడే మృతి చెందాడు. దారిన వెళ్తున్న వారు చూసి బంధువులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతుడ్ని చూసి బోరునా విలపించారు. దీంతో నూతన సంవత్సరం రోజున ఆ కుటుంబంలో, గ్రామంలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఫరీధా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ నాగరాజు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోని శవపరీక్ష గదికి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తే ఉన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**తల్లాడ జనవరి 1 (మహా న్యూస్) :** నూతన సంవత్సరం సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రుద్రాక్ష నరసింహచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన క్యాలెండర్ను బుధవారం కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆవిష్కరించడం జరిగింది. .ఈ కార్యక్రమంలో తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ చారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ,కోశాధికారి గంటల వెంకటాచారి,ఉపాధ్యక్షులు ఇందోజు రవి,గౌరవ అధ్యక్షులు రుద్రాక్ష బ్రహ్మం, కత్తురోజు సునిత తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం సిటీ ,జనవరి 1, మహా:** ఖమ్మం స్తంభాన్నినగర్ మినీ ఫంక్షన్ హాల్ లో నూతన సంవత్సర శుభాకాంక్షలతో కార్పెంటర్స్ అసోసియేషన్ 2025వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఉప కార్మిక కమీషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు.19వ డివిజన్ కార్పొరేటర్ చాకమూరి వెంకటనారాయణ, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాణాల వీర బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజు కుమార్, కోశాధికారి తాటికొండ రవీంద్ర చారి, గౌరవాధ్యక్షులు, గౌరవ సలహాదారులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వేడుకలు



**ఖమ్మం సిటీ , మహా:** ఖమ్మంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంప్ కార్యాలయంలో కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలసి పుష్పగుచ్చం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగుల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షించారు. అనంతరం పండితాపురం గ్రామంలో కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో ఆయనను సత్కరించారు. బానోత్ నరసింహ నాయక్, షేక్ పతే మహమ్మద్, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మేకపోతుల మహేష్ గౌడ్, అంబడిపూడి సత్యనారాయణ, శ్రీలం పుల్లయ్య, ధరావతులాలుపాల్గొన్నారు.

## ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**నేలకొండపల్లి, జనవరి 1 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో నూతన సంవ్సతర వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పలు దేవాలయాలలో ప్రజలు పూజలు చేశారు. ప్రజా సంఘాలు క్యాలెండర్ల ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి ని-పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.






# అంబరానంటిన సంబరాలు

- గ్రాండ్ వెల్కమ్ చెప్పిన ప్రజలు
- జోష్‌లో మద్యం ప్రియులు
- రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు
- వారం రోజుల్లో 100 కోట్ల మద్యం విక్రయం
- జిల్లాలో పోలీసుల ఆంక్షలు కఠిన

**ఖమ్మం, జనవరి 01, మహా:** నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికిన జిల్లా ప్రజలు 2025 సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్. ప్రతి ఇంటి ముందు రంగవల్లులతో ముగ్గులు వేసి మహిళలు అలంకరించగా, ప్రజలు అర్ధరాత్రి వేళ బాణ సంచ పేల్చి కేరింతల మధ్య వేడుకలను జరుపుకున్నారు. సోషల్ మీడియా ద్వారా స్నేహితులకు , బంధువులకు, ఆత్మీయులకు విషెస్ చెబుతూ ఆనందం పొందారు. గత ఏడాది మిగిల్చిన చేదు జ్ఞాపకాలను మరిచిపోయి అనుభవాలతో 2025 నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రజల జీవితాలను ఆనందమయం చేసుకునే విధంగా ఆకాంక్షిస్తూ స్వాగతం పలికారు. ప్రజలతో పాటు, రాజకీయ నాయకులు, వ్యాపారాలు ప్రముఖులను కలిసి కేకులు కట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాలతో పాటు, ఎంపీలు మాజీ మంత్రుల కార్యాలయాల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయితే, నూతన సంవత్సరం సంబరాల సందర్భంగా ఖమ్మం పోలీసులు ఉల్లంఘనలను నిరోధించేందుకు కఠిన చర్యలు చేపట్టారు. ముఖ్యంగా, మందుబాబులపై బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా మద్యం సేవించిన డ్రైవర్లను , సందడిలో ఉన్న ప్రజలను గుర్తించి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోడానికి ఉపయోగపడింది. ప్రభుత్వ నిర్ణయంతో, ఈ చర్యలు నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా శాంతి , సురక్షిత వాతావరణం నెలకొల్పడంలో సహాయపడాయి. మద్యం అమ్మకాల పరంగా ఖమ్మం జిల్లాలో మద్యం వినియోగం పెరిగినప్పటికీ, ప్రభుత్వం మద్యం వినియోగం నియంత్రణపై వివిధ చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి సూచనలు వస్తున్నాయి. మొత్తం మీద 2025 నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు.



## రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

**ముం**దుగానే జిల్లా పోలీసు యంత్రాంగం కఠినమైన ఆంక్షలు పెట్టడంతో ప్రజలు ఎక్కడ కూడా వాటిని హద్దు మేరకుండా ఆంక్షలు సంబరాలు జరుపుకున్నారు. ఇదే క్రమంలో మద్యం ప్రియులు వారి జోషిని పెంచుకున్నారు. రికార్డు స్థాయిలో వారం రోజుల్లో 100 కోట్ల రూపాయల మేరకు మద్యం అమ్మకాలు పెరిగేందుకు దోహదపడ్డారు. డిసెంబర్ 30 మరియు 31 తేదీలలో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు 20 కోట్ల రూపాయల మేరకు మందుబాబులు మద్యం సేవించగా, 30వ తేదీన 22 కోట్ల రూపాయలు , 31వ తేదీన 25 కోట్ల రూపాయల పైగా మద్యం అమ్మకాలు నమోదయ్యాయి. మొత్తం మీద, జిల్లాలో మొత్తం 100 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగాయి.

# ఖమ్మంలో బ్రహ్మ కమలాలు

## ఒకే ఇంట్లో వికసించిన 34 పుష్పాలు | ఆనందంలో స్థానిక వాసులు

ఖమ్మం రూరల్ , జనవరి 01, మహా: ఖమ్మంలో బ్రహ్మ కమలం వికసించింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం బైపాస్ లో గల రుత్విక్ ప్యారడైజ్ అపార్ట్మెంట్ లో బ్రహ్మ కమలం పుష్పాలు విరజిమ్మాయి. ఉత్తరాఖండ్ రాష్ట్ర పుష్పమైన బ్రహ్మ కమలం పువ్వులు ఒకే సారి 34 వికసించి ఆ ప్రాంత ప్రజలను ఆశ్చర్యపరిచాయి. రేపాల వెంకటేశ్వరావు , ఉమా దంపతులు కొంతకాలం క్రితం తమ ఇంట్లో నాటిన బ్రహ్మకమలం నూతన సంవత్సర వేళ కనువిందు చేసింది.



### అపార్ట్మెంట్ వాసుల ఆనందం

వెంకటేశ్వరావు , ఉమా దంపతులు తమ ఇంట్లో ఇన్ని పువ్వులు వికసించడం చూసి ఆనందోత్సాహంతో ఉన్నారు. అపార్ట్మెంట్ వాసులు కూడా ఈ అద్భుత దృశ్యాన్ని ఆస్వాదిస్తున్నారు. బ్రహ్మకమలం చూడటం ఆత్మీయ అనుభూతిని కలిగిస్తుందని, ఆ పుష్పాన్ని చూడడం అద్భుతం అని వారు చెబుతున్నారు.

### బ్రహ్మకమలం ప్రాముఖ్యత

భారతీయ సంస్కృతిలో బ్రహ్మకమలం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. హిమాలయాల్లో మాత్రమే పెరిగే ఈ పుష్పాన్ని కింగ్ హిమాలయన్ ఫ్లవర్స్ అని పిలుస్తారు. హిందూ పురాణాల ప్రకారం, బ్రహ్మదేవుడు ఈ పుష్పంపై కూర్చుంటాడు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి, మరియు పరమ శివుడికి ఇది చాలా ఇష్టమని పురాణాలు చెబుతున్నాయి.

**స్థానిక వాసులు ఉత్సాహం**

ఈ పుష్పా చూసి రేపాల కుటుంబ సభ్యులు, అపార్ట్మెం ట్ వాసులు ఉత్సాహంతో ఉన్నారు. ఇది ఒక అరుదైన అవకాశం అని, తమ ఇంట్లో బ్రహ్మకమలం వికసిం చడం సంతోషకరమైన విషయం అని వారు పేర్కొన్నారు. ఈ పుష్పం వారి జీవితాల్లో అదృష్టం తెస్తుందని వారు భావిస్తున్నారు.

## సీపీఐ చరిత్ర అంతా పోరాటాలమయం



మధిర,జనవరి 1 మహా : సీపీఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు,అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేననీ సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో సిపిఐ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీపీఐ శతాబ్ది దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పతాకాన్ని పార్టీ కార్యాలయం వద్ద భాగం హేమంతరావు ఆవిష్కరించగా,మడుపల్లి మెయిన్ రోడ్ లో ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం స్థూపం వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మడుపల్లి గచ్చు సెంటర్ సిపిఐ స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,మడుపల్లి కొత్త కాలనీ సిపిఐ స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, మడుపల్లి బ్యాంకు సెంటర్ సిపిఐ స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో పోరాటాల పురిటి గడ్డగా ఖమ్మం జిల్లా ఖ్యాతి గడిచిందని అమరుల త్యాగాలు అనన్య పోరాటాలు జిల్లాలో ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాలపల్లి ప్రకాష్ రావు, చావా మురళీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం,రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే పాలకవర్గ లక్ష్యం



నేలకొండపల్లి, జనవరి 1 మహా: రైతుల సంక్షేమమే సొసైటీ పాలకవర్గం లక్ష్యమని రాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన స్టోరేజీ కం కార్యాలయం భవనం ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతుల, పాలకవర్గ సౌలభ్యం కొరకు భవనం ను నిర్మించినట్లు తెలిపారు. ధాన్యం కోనుగోలు కేంద్రం ను సొసైటీ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. రైతులకు ఎరువులు. విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ప్రయోజనకరమైన వాటి కోసం పాలకవర్గం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బీ.వీరబాబు, సొసైటీ వైస్ చైర్మన్ అడపాల రవీంద్రబాబు, డైరెక్టర్స్ పి.శ్రీనివాస్, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, దండా శుభాషిణి, నరేష్, వీరభద్రం, రంగా, బీ.నాగేశ్వరరావు, చలవాది యల్లమ్మ. సొసైటీ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## ఆర్. కృష్ణయ్యను కలిసిన బీసీ సంఘం నేతలు



ఖమ్మం సిటి, జనవరి 01, మహా.: రెండవసారి రాజ్యసభ సభ్యులుగా నియమితులైన ఆర్. కృష్ణయ్యను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ విద్యానగర్ బీసీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో గద్దె వెంకట్రామయ్య కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, తన జన్మదిన వేడుకలను ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికి పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, రామకృష్ణ, రాజేందర్, మోదీ, రాందేవ్, రాజు, బాలయ్య, రవి, యాదవ్, సాయి, ఉదయ్ కుమార్, భూపేష్, సాగర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గద్దె వెంకట్రామయ్యను శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ సంఘం ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని తెలిపారు.

## జర్నలిస్టులు నూతన ఒరవడి కొనసాగించాలి



ఖమ్మం సిటి, జనవరి 1, మహా: కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం – 2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## సంకల్ప సిద్ధికి నూతన సంవత్సరం నాంది కావాలి



తల్లాడ, జనవరి 1 (మహా న్యూస్) : సంకల్ప సిద్ధికి నూతన సంవత్సరం నాంది కావాలని ప్రముఖ సినీ నిర్మాత సి.కళ్యాణ్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దాసరి నారాయణరావు దాసరి పద్మ మెమోరి యల్ నీడ చారిటబుల్ ట్రస్ట్ మరియు దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన క్యాలెండర్ ను బుధవారం హైదరాబాద్ లో ప్రముఖ సినీ దర్శక, నిర్మాతలు రేలంగి నరసింహారావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణలతో కలిసి సి.కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల,కార్యదీక్షిత, ప్రేమకు, ప్రతిభకు దర్శకరత్న దాసరి నారాయణరావు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక శిలలాంటి తనలాంటి వారెందరినో శిల్పంగా తీర్చిదిద్దిన రూపశిల్పి దాసరి నారాయణరావు అని కొనియాడారు.

## పదవి విరమణ వీడ్కోలు సన్మానం




**సత్తుపల్లి, జనవరి 1: మహా:** మండల పరిధిలోని జలగం వెంగళరావు ఉపరితల గనిలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన కే.వి.వి సత్యనారాయణ, పిట్టా నారాయణ లకు సింగరేణి సంస్థ యాజమాన్యం, సహ ఉద్యోగులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో ఎస్.ఓ.యం నరసింహారావు, మేనేజర్ దుర్గాప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు పాల్గొని సన్మాన గ్రహీతలను శాలువాతో సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు వారు చేసిన కృషిని విధులలో నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు రామారావు, ఏ.ఐ.టీ.యూ.సీ నరసింహారావు, సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, జమేదర్ విజేందర్, మల్లేష్, యాక్టింగ్ జమేదార్ కనకయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ జోసెఫ్, కే.ఎస్.వి.వి నారాయణ, సురా సురేష్, కాటం.రమేష్ సంజీవ్,ఆయాజ్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో నూతన సంవత్సర వేడుకలు



**ఖమ్మం సిటీ, జనవరి 01, మహా:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హడ్హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ప్రధాన అతిథిగా హాజరైన పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలంగాణలో భారీ స్పందన లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, చావా రామారావు, నల్లమల రంజిత్ పాల్గొన్నారు.

## మధిర ప్రాంత కళాకారులను ప్రోత్సహించండి

**మధిర, జనవరి 1, మహా:** మధిర పరిసర ప్రాంత కళాకారులను ప్రోత్సహించాలని డైరెక్టర్ ఏ ఆర్ సమీర్ కోరారు మండల పరిధిలోని ఖాజీపురం గ్రామానికి చెందిన యువరచయిత దర్శకుడు నటుడు ఎ.ఆర్.సమీర్ రచన దర్శకత్వంలో తానే హీరోగా నటిస్తూ రూపొందిస్తున్న డైరెక్టర్ సాబ్ ఎ.ఆర్.సమీర్ చిత్రం షూటింగ్ ఐదవ షెడ్యూల్ పూర్తి అయినది అని మధిర పరిసర ప్రాంతాల్లో పలు సన్నివేశాలు చిత్రీకరించారు. ఎస్.ఎన్.ఆర్ బ్యాటరీస్ ఛైర్మన్ ఖాజీపురం గ్రామానికి చెందిన షేక్.అక్రమ్ యువనటుడు ప్రవీణ్ చిన్నా, షూటింగ్ లో పాల్గొన్నారు. ఈ చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమైనదని తన నిజ జీవిత కథలోని కొన్ని సంఘటనలు మరియు కల్పిత కథను మేళవించి చేస్తున్న ఒక విన్నూతన ప్రయోగాత్మక చిత్రమని తన బయోపిక్ చిత్రంలో తన పాత్రలో తానే నటిస్తూ దర్శకత్వం చేయటం తనకెంతో సంతోషంగా ఉందని సినిమా డైరెక్టర్ అవ్వాలన్న లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్యం కోసం పోరాడుతున్న తనలాంటి ఎంతోమంది నూతన యువదర్శకులకు మరియు యువతకు ఈ చిత్రం ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చిత్రాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి విడుదల చేస్తామని తెలిపారు. మధిర పరిసర ప్రాంత ప్రజలు తమ చిత్రాలను మధిర సిటీ కేబుల్ 05, 06 నెంబర్ ఛానెల్స్ లో మరియు ఏఆర్ సమీర్ టాకీస్ మధిర యుట్యూబ్ ఛానెల్లో తప్పక చూసి లైక్ షేర్ సబ్స్క్రయిబ్ చేసుకొని మధిర ప్రాంత కళాకారులను ప్రోత్సహించవల్సిందిగా కోరుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.






# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## జమిలి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం: పువ్వాడ

**ఖమ్మం, జనవరి 01, మహా:** జమిలి ఎన్నికలు ఎప్పుడు వస్తాయో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు బుద్ధి చెప్తామో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు," అని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. నూతన సంవత్సరం సందర్భంగా, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మంలో తమ నివాసం నందు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం అందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈ సందర్భంలో ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కఠినంగా విమర్శించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ప్రజలకు హామీలు ఇచ్చినా, అవి అమలు కాలేదు. రైతులను, మహిళలను మోసం చేసి, పథకాలను అమలు చేయడంలో విఫలం అయ్యారు," అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే మదనలాల్, చంద్రావతి, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్జెసి కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మండల అధ్యక్షులు వీరునాయక్, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ఉపాధి కూలీల నూతన సంవత్సర వేడుకలు

**కూసుమంచి, జనవరి 1:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాల యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య గారు కొండా శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ తో పాటు ఉపాధి కూలీలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకు న్నారు. నూతన సంవత్సర కేక్ ను కూలీలు కట్ చేయగా, వారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలం దరు



సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండా లని, ఆ దేవదేవుళ్ళు ప్రజలను చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నాగేశ్వరరావు, అంబాల రామనాథం, గుండమాల పుల్లయ్య, వీరన్న, ఐత గాని బసవయ్య, కందుల పిచ్చయ్య, కొండం వెంక న్న, అనసూర్య, సునిత, ఉపేంద్రమ్మ పాల్గొన్నారు.



# నూతన సంవత్సరంలో ఆనందంగా జీవించాలి

ఇండోర్ అవుట్ డోర్ క్రీడ ప్రాంగణాలు

ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, జనవరి 1: మహా:** 2025 వ సంవత్సరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు అభివృద్ధికి చేరువ అవుతారని, నిర్మాణ పనులను పూర్తిచేసుకుని వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్న వంద పడకల ప్రభుత్వాసుపత్రిని త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఆరు గ్యారంటీలో భాగమైన ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు అందిపుచ్చుకునే అవకాశం త్వరలోనే నెరవేరుతుందని ఎమ్మెల్యే అన్నారు. వీటితోపాటు సత్తుపల్లి ప్రాంతంలో ఇండోర్ అవుట్ డోర్ క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి,మంత్రివర్గ సభ్యులకు,వివిధ నియోజకవర్గ శాసనసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట.సుజలా రాణి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.